## విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 ● సంచిక : 35 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi సోమవారం 16 ఫిబ్రవరి 2026 ● పేజీలు : 8 ● వెల 2/-


## రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు




హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మరోసారి బాంబు బెదిరింపుతో ఉలిక్కిపడింది. ఆదివారం ఉదయం సింగపూర్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న విమానంలో బాంబు పెట్టినట్లు మెయిల్ ద్వారా బెదిరింపు అందడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు.శంషాబాద్ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ కాగానే ప్రయాణికులను కిందకు దింపి, తనిఖీలు చేపట్టగా, బాంబు

మిగతా 2వ పేజీలో..

# తొలిదశ పార్లమెంట్ సమావేశాలు ముగింపు



పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా.. ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్విత చరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రభుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది.నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని,

మిగతా 2వ పేజీలో..

## రష్యా చమురు కొనుగోళ్ల పై మంత్రి కీలక వ్యాఖ్యలు



రష్యా నుంచి చమురు కొనుగోళ్ల అంశంపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇంధన కొనుగోళ్ల విషయంలో రాజకీయ ఒత్తిళ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభావం చూపవని ఆయన స్పష్టంగా చెప్పారు. దేశ అవసరాలు, జాతీయ ప్రయోజనాలే ప్రాతిపదికగా భారత్ నిర్ణయాలు తీసుకుంటుందని మరోసారి తేల్చి చెప్పారు.

**ప్రస్తుతం మార్కెట్ సంక్లిష్టంగా ఉంది**

అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేసిందంటూ అమెరికా ప్రకటించింది. ఈ నేపథ్యంలో జైశంకర్ స్పందించారు. జర్మనీలోని మ్యూనిచ్ భద్రతా సమావేశంలో పాల్గొన్న ఆయన ఓ ప్రశ్నకు బదులిస్తూ, చమురు కొనుగోళ్ల విషయంలో భారత్ చాలా స్వతంత్రంగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. భారత్ తన వ్యూహాత్మక ప్రయోజనాలకు కట్టుబడి ఉందని అన్నారు. ఇంధన సమస్యల విషయానికి ప్రస్తుతం మార్కెట్ సంక్లిష్టంగా ఉందని వెల్లడించారు. చమురు కొనుగోళ్లకు సంబంధించి భారత్‌లోని కంపెనీలు యూరోప్‌తో సహా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలను పరిశీలిస్తాయని అన్నారు. ఖర్చులు, నష్టాలు, లభ్యతను చూసి వారి ప్రయోజనాలకు తగినట్లు కొనుగోళ్లు జరుపుతారని వెల్లడించారు.

# 'నేనే రాజు, నేనే మంత్రి' వ్యాఖ్యలపై సీఎం రేవంత్ వివరణ



తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన 'నేనే రాజు.. నేనే మంత్రి' అనే వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎట్టకేలకు స్పష్టతనిచ్చారు. ఈ వ్యాఖ్యలను అహంకారపూరితంగా చూడకూడదని, వాటి వెనుక ఉన్న పాలనాపరమైన అర్థాన్ని గమనించాలని ఆయన కోరారు. "నేనే రాజు.. నేనే మంత్రి అంటే, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూనే, మున్సిపల్ శాఖ మంత్రిగా కూడా నేనే ఉన్నానని అర్థం" అని ఆయన వివరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తన పనితీరుకు గీటురాయిగా నిలుస్తాయని, పాలనలో జవాబుదారీతనం కోసమే తాను ఈ బాధ్యతలను భుజానికెత్తుకున్నానని ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు.

మున్సిపల్ శాఖను స్వయంగా పర్యవేక్షించడం ద్వారా పట్టణాల అభివృద్ధిని వేగవంతం చేయడమే తన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. పాలనలో నిర్ణయాలు త్వరితగతిన తీసుకోవడానికి, క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా పర్యవేక్షించడానికి ఈ ద్వంద్వ బాధ్యతలు ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం మరియు పారదర్శకమైన పాలన అందించడంలో తన ప్రభుత్వం రాజీ పడబోదని, ఈ విషయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

మరోవైపు, బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం, తండావాసులకు తీపి కబురు అందించారు. నల్లమల అటవీ ప్రాంతంలో 20 ఎకరాల సువిశాల స్థలంలో 'సంత్ సేవాలాల్ పుణ్యక్షేత్రాన్ని' ప్రభుత్వం తరపున ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వచ్చే ఏడాది సేవాలాల్ జయంతి నాటికి ఈ పుణ్యక్షేత్ర నిర్మాణాన్ని పూర్తి చేసి, అక్కడే ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఇది కేవలం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా, బంజారా సంస్కృతికి మరియు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని

మిగతా 2వ పేజీలో..

## తారిఖ్ రెహ్మాన్ ప్రమాణం.. ప్రధాని మోదీకి ఆహ్వానం



బంగ్లాదేశ్ లో, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత, కొత్త ప్రభుత్వం ఈ నెల 17న అధికారికంగా కొలువుదీరనుంది. ప్రభుత్వానికి ప్రధానిగా తారిఖ్ రెహ్మాన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో తన ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీని ఆహ్వానించారు.ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బంగ్లాదేశ్ పార్లమెంటు హౌస్‌లోని సదరన్ ప్లాజాలో నిర్వహించనున్నారు. అధికారికంగా భారత్ ధ్రువీకరించాల్సి ఉంది ఈ కార్యక్రమంలో పాల్గొనాలని

మిగతా 2వ పేజీలో..

## పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్



జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం జనసేన శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్వయంగా తొలి సభ్యత్వం తీసుకుని పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే వారిని "ఉద్యమి"గా గౌరవిస్తామని తెలిపారు.

**జనసేన పార్టీ ప్రారంభంలో 150 మందితో మొదలు**

పార్టీ పోరాటానికి బలం చేకూర్చి, నవతరంలో

మిగతా 2వ పేజీలో..

## శివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్తులు



శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది. సర్వదర్శనం కోసం గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వస్తోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగిన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి కనిపించింది.

**సామాన్య భక్తుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

ఆలయంలో వీఐపీ దర్శనాలకు ప్రాధాన్యం ఇస్తూ, సామాన్య భక్తులను పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపించాయి. సర్వదర్శనం క్యూ లైన్‌లో నిల్చున్న భక్తులు అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గంటల తరబడి నిరీక్షించినప్పటికీ ముందుకు కదలడం లేదని మండిపడ్డారు. తాగునీరు, విశ్రాంతి వంటి కనీస సదుపాయాలు

మిగతా 2వ పేజీలో..

## తిరుమలలో భారీగా పెరిగిన భక్తుల రద్దీ



ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమలలో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో 31 కంపార్టుమెంట్లు పూర్తిగా నిండిపోయాయి. క్యూ లైన్లు ఏటీజీహెచ్ వరకు కొనసాగుతున్నాయి. భక్తుల సంఖ్య పెరగడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

**దర్శనానికి సుమారు 12 గంటల నిరీక్షణ**

టోకెన్లు లేకుండా

మిగతా 2వ పేజీలో..

## ఏపీలో బిల్ గేట్స్ పర్యటన..

# ప్రాజెక్టులపై కీలక సమీక్ష



ప్రఖ్యాత వ్యాపారవేత్త, దాతృత్వవేత్త అయిన బిల్ గేట్స్ ఫిబ్రవరి 16న ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్‌కు రానున్నారు. ఈ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. ఆధునిక సాంకేతికత వినియోగంపై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఆయనకు వివరించనున్నారు. ముఖ్యంగా పరిపాలన, వ్యవసాయం రంగాల్లో టెక్నాలజీ వినియోగం ప్రధాన అంశంగా ఉంటుంది. ఈ పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా భావిస్తున్నారు.

**RTGS కేంద్రం, సంజీవని ప్రాజెక్టుపై సమీక్ష**

పర్యటనలో భాగంగా బిల్ గేట్స్ రాష్ట్ర =+ూ కేంద్రాన్ని పరిశీలించనున్నారు. డేటా ఆధారిత పరిపాలన ఎలా జరుగుతుందో అధికారుల నుంచి వివరాలు తెలుసుకోనున్నారు. అనంతరం ఉండవల్లి వ్యవసాయ క్షేత్రంలో అమలు చేస్తున్న 'సంజీవని' ప్రాజెక్టును పరిశీలిస్తారు. ఈ ప్రాజెక్టులో టెక్నాలజీ ఆధారిత సాగు విధానాలు, డిజిటల్ మానిటరింగ్

మిగతా 2వ పేజీలో..

# తొలిదశ పార్లమెంట్ సమావేశాలు ముగింపు

**మొదటి పేజీ తరువాయి..**

వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో

సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

# రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

**మొదటి పేజీ తరువాయి..**

లభ్యం కాలేదు.

**నకిలీ బాంబు బెదిరింపు కాల్స్**

దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు పంపించారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గత డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు ఈ రెండు నెలల వ్యవధిలో శంషాబాద్ విమానాశ్రయానికి 23 నకిలీ బాంబు బెదిరింపు కాల్స్ వచ్చినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కొన్ని ఫోన్ కాల్స్ విదేశాల నుంచి వచ్చినట్లు కూడా గుర్తించారు.

# ‘నేనే రాజు, నేనే మంత్రి’ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ వివరణ

**మొదటి పేజీ తరువాయి..**

ఆయన పేర్కొన్నారు. తండాల అభివృద్ధి కోసం ఇప్పటికే ప్రకటించిన బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు, ఈ పుణ్యక్షేత్రం ఏర్పాటు బంజారా సమాజం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతుందని సీఎం స్పష్టం చేశారు.

# తారిఖ్ రెహ్మాన్ ప్రమాణం.. ప్రధాని మోదీకి ఆహ్వానం

**మొదటి పేజీ తరువాయి..**

యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం 13 దేశాలకు ఆహ్వానం పంపించింది. ఇందులో భారత్‌తో సహా చైనా, సౌదీ అరేబియా, పాకిస్థాన్, టర్కీ, ఖతార్, శ్రీలంక, నేపాల్ దేశాలు ఉన్నాయి. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక యూనస్ ప్రభుత్వం వచ్చాక భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆహ్వానం అందడం గమనార్హం. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరవుతారా లేదా ఆయన తరఫున ఎవరైనా హాజరవుతారా తెలియాల్సి ఉంది. బంగ్లాదేశ్ ఆహ్వానంపై అధికారికంగా భారత్ ధ్రువీకరించాల్సి ఉంది.

# పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

**మొదటి పేజీ తరువాయి..**

ప్రేరణ కలిగించే వారిని “సాధక్”గా, పరోక్షంగా సమయం, ఆర్థికం, సాంకేతికం, సేవా, మేధో సహకారాలు అందించే వారిని “ప్రదాత”గా ఇకపై పిలుస్తామని పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన పార్టీ ప్రారంభంలో 150 మందితో మొదలైందని, 2021లో మొదటి విడత సభ్యత్వంలో 90 వేలు నమోదు అయ్యాయని పవన్ తెలిపారు. గత ఎన్నికల ముందు ఆ సంఖ్య 6 లక్షలకు చేరిందని.. ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు సాధించామని ఆయన గుర్తుచేశారు.

# ఏపీలో బిల్ గేట్స్ పర్యటన.. ప్రాజెక్టులపై కీలక సమీక్ష

**మొదటి పేజీ తరువాయి..**

వ్యవస్థలను ప్రభుత్వం వివరిస్తుంది. రైతుల ఆదాయం పెంపు, దిగుబడి మెరుగుదల లక్ష్యంగా చేపట్టిన చర్యలను ఆయనకు చూపించనున్నారు.

**ఉన్నత స్థాయి సమావేశం, భాగస్వామ్యంపై చర్చ**

ఈ సందర్భంగా మంత్రులు, అన్ని శాఖల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. గేట్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్య అవకాశాలపై సమగ్ర సమీక్ష జరగనుంది. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం రంగాల్లో సహకారంపై చర్చలు జరుగుతాయి. సమావేశానికి హాజరుకావాలని ముఖ్య కార్యదర్శి (జూ) ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనతో రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించే అవకాశం ఉంది.

# తిరుమలలో భారీగా పెరిగిన భక్తుల రద్దీ

**మొదటి పేజీ తరువాయి..**

వచ్చిన భక్తులకు సర్వదర్శనం పొందేందుకు సుమారు 12 గంటల సమయం పడుతున్నట్లు అధికారులు తెలిపారు. నిన్న ఒక్కరోజే 82,337 మంది స్వామివారిని దర్శించుకున్నారు. ఇందులో 30,825 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా హుండీ ఆదాయం రూ. 3.58 కోట్లుగా నమోదైంది. భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

**టీటీడీ చర్యలు, భక్తులకు సూచనలు**

తిరుమల తిరుపతి దేవస్థానాలు అధికారులు రద్దీ నియంత్రణకు అదనపు సిబ్బందిని నియమించారు. తాగునీరు, అన్నప్రసాదం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచారు. భక్తులు అధికారిక సమాచారాన్ని పరిశీలించి ప్రయాణం ప్లాన్ చేసుకోవాలని సూచించారు. వీలైనంత వరకు ఆన్‌లైన్ టోకెన్లు పొందడం మంచిదని తెలిపారు. సహనం పాటిస్తే సాఫీగా దర్శనం పొందవచ్చని అధికారులు వెల్లడించారు.

# శివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్తులు

**మొదటి పేజీ తరువాయి..**

కల్పించాలనే డిమాండ్ చేశారు. పరిస్థితిని సమీక్షించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

**నినాదాలతో మార్మోగిన ఆలయ పరిసరాలు**

రద్దీ అధికమవడంతో ఆలయ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈవో, ఛైర్మన్‌లపై భక్తులు నినాదాలు చేశారు. “డౌన్ డౌన్” అంటూ తమ అసంతృప్తిని వ్యక్తపరిచారు. భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని మెరుగైన నిర్వహణ అవసరమని స్థానికులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక అవసరమని సూచించారు.

# కల్లుగీత కార్మికులపై ఎందుకింత వివక్ష

**కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం వి రమణ**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(చట్టం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఆధారపడి ఐదు లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయి. తరతరాల నుండి వృత్తి చేస్తూ, తమ కుటుంబాలను పోషించుకుంటూ ప్రభుత్వాలకు కోట్లాది రూపాయలు పన్నులు చెల్లించారు. ప్రాణాలు కోల్పోతామని తెలిసికూడా బ్రతుకుతెరువు కోసం కల్లుగీత వృత్తిలో కొనసాగుతున్నారు. వీరి అభివృద్ధికి, సంక్షేమం కోసం ప్రభుత్వాల దగ్గర నేటికీ ప్రత్యేక ప్రణాళిక లేదు. 2025-26 రాష్ట్ర బడ్జెట్ లో అడిగింది 5000 కోట్లు అయితే కేటాయించింది 70 కోట్లు మాత్రమే. వీటిలో 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. మిగతావి మార్చి చివరి నాటికి ఖర్చు చేయకపోతే నిరుపయోగ మవుతాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వానికంటే మేము గీత కార్మికులకు బాగా చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. ఈ కాలంలో 850 మంది చెట్టుమీద నుండి పడి ప్రమాదానికి గురయ్యారు. వీరిలో 140 మంది చనిపోయారంటే ఎంత ప్రమాదమో అర్థమవుతుంది. ఇంత ప్రాణ నష్టం ఏ వృత్తిలో లేదు. 170 మంది శాశ్వత వికలాంగులయ్యారు. వీరి జీవితమంతా మంచంలోనే గడపాల్సి వస్తుంది. వీరికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా రెండు సంవత్సరాలయినప్పటికీ ఏ ఒక్కరికి ఇవ్వలేదు. 2024 జూలై 14వ తేదీన స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సభలో మాట్లాడుతూ ఈరోజే మంత్రులకు చెప్పి ఆర్థిక సహాయం అందజేస్తామన్నాడు.

చెప్పి 20 నెలలు అవుతున్నప్పటికీ అతిగతి లేదు. ఎన్నికల ప్రణాళికలో మాత్రం నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు. ఎక్స్‌గ్రేషియాను 10 లక్షలకు, పెన్షన్ 4 వేలకు పెంచుతామని చెప్పారు. కానీ ఆచరణలో అమలు చేయడం లేదు. కొత్త పెన్షన్లకు దరఖాస్తులే స్వీకరించడం లేదు. ప్రమాద నివారణకు కాటమయ్య రక్షణ కవచం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిన ప్రభుత్వం రెండు లక్షల ఇరవై వేల మంది సభ్యత్వం కలిగిన గీత కార్మికులు ఉంటే 20వేల మందికి మాత్రమే ఇచ్చారు. ఈ పథకం నత్తనడక నడుస్తుంది. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ చొరవతో ప్రతిష్టాత్మకంగా హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో నిర్మించిన నీరా కేఫ్ అర్థాంతరంగా మూసివేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా



నందనములో నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల కేంద్రానికి 8 కోట్లకు పైగా వెచ్చించి యంత్రాలను ఏర్పాటు చేశారు. మిగతా పనులు పూర్తిచేసి ప్రారంభించాల్సి ఉండగా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాని గురించి పట్టించుకోనే లేదు. యంత్రాలు తుప్పు పట్టి పోతున్నాయి. కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏజెన్సీ ఏరియాలో ఉన్న సొసైటీలను పునరుద్ధరించాలని, అక్కడ కల్లు గీత వృత్తి చేసే గౌడు లకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలని అసెంబ్లీలో డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు దాని గురించి మాట్లాడడం లేదు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వినే నాధుడే కరువయ్యాడు. లిక్కర్ షాపుల వేలంపాటలో గౌడులకు 15 శాతం ఉన్నదానిని 25 శాతం కు పెంచుతామని చెప్పి పాత విధానాన్నె కొనసాగిస్తున్నారు. ట్యాంక్ బండ్ పై సర్వాయి పాపన్న విగ్రహం పెడతామని భూమి పూజ చేశారు. ఆరు నెలలు దాటినప్పటికీ దాని పనులు సాగుతున్నట్లు లేదు. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని చెప్పారు తప్ప ఆచరణలో అలాంటి ప్రయత్నమేమి చేయడం లేదు. అందుకని రాబోయే బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన పై హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 17న ఇందిరాపార్క్ వద్ద కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం 105 మంది తో నిరాహారదీక్ష చేయనుంది. వేలాదిమంది గీత కార్మికులు, వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలుపనున్నారు. ఇకనైనా లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించి సమస్యలు పరిష్కారం చేస్తారని ఆశిస్తున్నాం.

యం.వి.రమణ,
రాష్ట్ర అధ్యక్షులు
కల్లుగీత కార్మిక సంఘం. 9490098485

# జమ్మికుంట తండాలో ఘనంగా సేవాలాల్ 287వ జయంతి వేడుకలు





- **గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్**
- **సంతు సేవాలాల్ మహారాజ్ బాటలో యువత నడవాలి**
- **జమ్మికుంట తండా సర్పంచ్ బానోతు విజయకౌర్ కిషన్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, ఫిబ్రవరి 15,చట్టం న్యూస్,:** మానుకోట జిల్లా మరిపెడ మండలంలోని జమ్మికుంట తండలో సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించు కుంటారు. గిరిజనులను సన్మార్గంలో నడిపించిన సద్గురు సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం కొరకు నడుం కట్టిన కిషన్ సింగ్ ఏటకెళ్లకే సొంత నిధులతో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అతిపెద్ద గుడి నిర్మాణం చేపట్టి పూర్తి చేసి సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను తండా వాసుల సమక్షంలో నిర్వహిస్తున్నారు. గిరిజనులకు సేవలాల్ మహారాజ్ మొదటి గురువు అని ఏక్ సాత్, ఏక్ వాత్,ఏక్ జాత్ అనే మాటపై గిరిజనులు ఉండాలని అందరిని ఏకం చేసి ఒకే తాటిపై తీసుకొచ్చిన మహా సద్గురు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. తండా గోర్ బంజారా నాయకులు బంజారా సమాజా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సేవాలను కొనియాడుతూ జన్మదినోత్సవం ఫిబ్రవరి 15నా భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి సేవల మహారాజ్ సమాజానికి చేసిన సేవలు,సత్యం,అహింస సందేశాలను జాతికి చేసిన సేవలను కొనియాడారు. సేవలాల్ మహారాజ్ సామాజిక సంస్కర్తగా మరియు బంజారా సమాజ ఆధ్యాత్మిక గురువుగా గుర్తింపు పొందారన్నారు. చుట్టుపక్కల ఉన్న తండా వాసులందరు భక్తి శ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్ వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులు తండావాసులు భారీ సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేవా సమితి అధ్యక్షులు గుగులోతు బో జ్య నాయక్, సేవాలాల్ సమితి ఉపాధ్యక్షులు ధరావత్ వెంకటేష్, తండావాసులు సేవాలాల్ సమితి యూత్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ రాజకీయాల్లో కాంగ్రెస్ దూకుడు --- ఐదు మున్సిపాలిటీలకు విప్‌ల నియామకం

**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 15 :** జిల్లా పరిధిలోని ఐదు మున్సిపాలిటీల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ తరఫున విప్‌లను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ వెల్లడించారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ విజయపతాకం ఎగురవేసిన నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని



మున్సిపాలిటీలకు నియమించిన విప్‌లు ఇలా ఉన్నాయి: ఏదులాపురం మున్సిపాలిటీకి జిల్లా కాంగ్రెస్ నాయకుడు తుంబూరు దయాకర్ రెడ్డి, మధిర మున్సిపాలిటీకి కోనా ధనికుమార్, వైరా మున్సిపాలిటీకి వైరా శాసనసభ సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్, కల్లూరు మున్సిపాలిటీకి జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి, సత్తుపల్లి మున్సిపాలిటీకి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు మట్టా రాగమయి నియమితులయ్యారు. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయాలను కచ్చితంగా అమలు చేయాలని, విప్‌లు జారీ చేసిన అభ్యర్థులను ఎన్నుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ బలాన్ని మరింత పెంచే దిశగా ఈ చర్యలు కీలకమని వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి విజయం సాధించేందుకు తోడ్పడిన నాయకులు, కార్యకర్తలు, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు

- **ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**
- **సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 15 ,( చట్టం బ్యూరో) :** రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) నిబంధనల మేరకు మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 16వ తేదీన సోమవారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక కోసం చేస్తున్న ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. ముందుగా సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో కౌన్సిల్ సమావేశ మందిరంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం.. అనంతరం మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, అధికారులు శ్రీనివాసాచారి, అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**కొడిమ్యాల, ఫిబ్రవరి 15(చట్టం) :** మండలంలోని డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి విజయ(57)బైక్ పై నుండి క్రింద పడి మృతి చెందింది. కొడిమ్యాల ఎస్సై సందీప్ తెలిపిన వివరాల్లోకి వెళితే..నమిలికొండలో ఉన్న విజయ తల్లి మృతి చెందడంతో ఈ నెల 13న రాత్రి విజయ తన కుమారుడు తిరుపతితో కలిసి ద్విచక్ర వాహనంపై నమిలికొండ గ్రామానికి వెళ్తుండగా నమిలికొండ లోని హైస్కూల్ వద్ద గల స్పీడ్ బ్రేకర్ వద్ద అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో బైక్ వెనుక కూర్చున్న విజయ రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయని అన్నారు. బాధితురాలిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల15న (ఆదివారం) ఉదయం మరణించినట్లు మృతురాలి కూతురు లకుమల్ల స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు.



# శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న అను మల్ల చంద్రమౌళి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 15 , ( చట్టం బ్యూరో ) ;** కొత్తపల్లి మండలం లోని పలు ఆలయాల్లో జరిగిన శివరాత్రి వేడుకలలో కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ , సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి పాల్గొని పూజలు నిర్వహించారు. ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.



# మైరా మురిపెంలో.. పరమశివుని చెంత మంత్రి పొంగులేటి దంపతులు

- ముక్కంటి సన్నిధిలో ఆధ్యాత్మిక పర్యటన
- తీర్థాల, కూసుమంచి, బెండాలపాడు క్షేత్రాల్లో కుటుంబ సమేతంగా పూజలు
- వేద ఆశీర్వచనాల మధ్య మంత్రి దంపతులకు ఆలయాల్లో ఘన స్వాగతం





**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 15 :** ఖమ్మం మహాశివరాత్రి పర్వదినం వేళ ముక్కంటి చెంత భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు తమ ముద్దుల మనుమరాలు మైరాతో కలిసి ఆదివారం ఉమ్మడి జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రాలను సందర్శించారు. పసిప్రాయంలోనే భక్తిభావంతో స్వామివారిని దర్శించుకుంటున్న మైరా మురిపెంలో మంత్రి కుటుంబ సభ్యులు ఆధ్యాత్మికంలో మునిగితేలారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సాగిన ఈ పర్యటనలో మంత్రి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు.

**తీర్థాల, కూసుమంచిలో ఆధ్యాత్మిక వెలుగులు**

మంత్రి కుటుంబం తొలుత పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుంది. త్రివేణి సంగమ క్షేత్రంలో వెలసిన స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మనుమరాలు మైరాతో కలిసి మంత్రి దంపతులు పూజల్లో పాల్గొన్న దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం చారిత్రక ప్రసిద్ధి గాంచిన కూసుమంచి శ్రీ గణపేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. కాకతీయుల శిల్పకళా వైభవానికి నిలువుటద్దంగా నిలిచే ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.

**బెండాలపాడు వీరభద్రుడికి నీరాజనం**

పర్యటనలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడులోని పల్లెర్లబావి శ్రీ వీరభద్రస్వామి వారిని మంత్రి దంపతులు సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో మంత్రి దంపతులతో పాటు చిన్నారి మైరాకు అర్చకులు ఆత్మీయ స్వాగతం పలికారు. వీరభద్రుడి సన్నిధిలో భక్తిప్రపత్తులతో నిర్వహించిన విశేష పూజల్లో పాల్గొన్నారు.

**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి..**

దర్శనానంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. "మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో విరాజిల్లాలని, తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుడిని వేడుకున్నాను" అని తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏ ఐ ఎఫ్ బి కార్పొరేటర్‌లకు విప్ జారీ..?





- పార్టీని ధిక్కరిస్తే చర్యలు..
- ఏ ఐ ఎఫ్ బి కార్పొరేటర్ ను బిజెపిలో చేర్పించుకోవడం సిగ్గుచేటు..
- ఏ ఐ ఎఫ్ బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి...

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ ఫిబ్రవరి 15 ,(చట్టం బ్యూరో) :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ విపుల సాయి జ్యోతి, 27వ కార్పొరేటర్ బోట్ల శ్యామల లకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ విప్ జారీ చేయడం జరిగిందని..ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి అన్నారు. ఆదివారం రోజు కరీంనగర్ కార్యాలయంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోజి రెడ్డి మాట్లాడుతూ ఏఐఎఫ్బి పార్టీ బి ఫాం పైన గెలిచిన ఇద్దరు కార్పొరేటర్ లో ఒకల్ని 15 డివిజన్ కార్పొరేటర్ సాయి జ్యోతిని కేంద్ర మంత్రి బండి బిజెపిలో చేర్చుకోవడం సిగ్గుచేటు అని అన్నారు..ఒక కమ్యూనిస్టు పార్టీలో గెలిచిన అభ్యర్థులను బిజెపి పార్టీలో చేర్చుకోవడానికి బండి సంజయ్ కి సిగ్గుండాలి అని, మేయర్ స్థానం కోసం బిజెపి వాళ్లు నీచమైన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బిజెపికి మేయర్ ఎన్నుకోవడానికి పూర్తిస్థాయిలో కార్పొరేటర్లు లేరని కావున ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ మరియు ఇతర పార్టీల నుంచి గెలిచిన వారిని కిడ్నాప్ చేసి పార్టీలో చేర్చుకోవడం జరుగుతుందని.

ఇప్పటివరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్పొరేషన్ లో ఎవరికి మద్దతు ఇవ్వాలో అధికారికంగా ప్రకటించలేదని మా పార్టీ బీఫామ్ పైన గెలిచి ఇతర పార్టీలకు వెళితే నాయపనమైన ఏమైనా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్లకు విప్ జారీ చేయడం జరిగిందని సోమవారం ఉదయం 10 గంటల వరకు ఆలిండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ కేంద్ర రాష్ట్ర కమిటీలు ఎవరికి మద్దతు ఇవ్వాలో స్పష్టత వస్తుందని బిజెపికి మద్దతు ఇచ్చే పరిస్థితి లేదని మత రాజకీయాలను రెచ్చగొట్టే విధంగా బిజెపి వాళ్లు చేస్తున్నారని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బీఫామ్ పైన గెలిచిన కార్పొరేటర్ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా బిజెపి పార్టీ గుర్తిస్తుందని ఏ పార్టీలో గెలిచారో కూడా తెలుసుకోకుండా ఇతర పార్టీలో గెలిచిన వారికి బిజెపి కండువలు వేస్తున్నారని అన్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కమిటీ కరీంనగర్లో కార్పొరేషన్ లో గెలిచిన 15 డివిజన్ కార్పొరేటర్ సాయి జ్యోతి 27 డివిజన్ కార్పొరేటర్ శ్యామలకు విప్ జారీ చేయడం జరిగిందని పార్టీని ధిక్కరిస్తే పార్టీ పరంగా చర్యలు తప్పవని అన్నారు..

ఈ మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ నగర అధ్యక్షుడు సత్య రావు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుగుట్టలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ...





**పాల్గొన్న జాతీయ ఎస్టీ కమిషన్ మెంబెర్ హుస్సేన్ నాయక్...**

**ఉప్పల్,15 ఫిబ్రవరి (చట్టం) :** వెలుగుగుట్టలో బంజారా సమాజ ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. జయంతి సందర్భంగా భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రముఖులు సేవాలాల్ మహారాజ్ బోధనలు, సమాజ సేవ, సమానత్వం, నీతి మార్గం వంటి విలువలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

వెలుగుగుట్ట సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్, పద్మశ్రీ కేతావత్ సోమ్లాల్ నాయక్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ మల్కాజ్గిరి ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, ఐఆర్ఎస్ అధికారి ప్రకాశ్ రాథోడ్, ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ పీర్యా నాయక్ తదితరులు హాజరయ్యారు.

అదేవిధంగా సుధాకర్ రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, జనాంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గిరిబాబు, గడ్డం రవి కుమార్, పసుల ప్రభాకర్ రెడ్డి, సంజయ్ జైన్, కాలేరు నవీన్, రజిత రెడ్డి, ఎల్లా చారి, బండి పద్మ, రఘుపతి గౌడ్, డి.డి. తారాచంద్, రవి నాయక్, రాము నాయక్, బీజేపీ రాష్ట్ర పబ్లిసిటీ సెల్ కన్వీనర్ బానోతు పడితీయ నాయక్, టీపీసీసీ ఎస్టీ సెల్ సెక్రటరీ ధనావత్ మాలునాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఇంకా చందు నాయక్, ధర్మేందర్ నాయక్, ధనావత్ లింగం నాయక్, ధనావత్ వినోద్ నాయక్, ధనావత్ నరేందర్ నాయక్, భూక్యా కిషన్ నాయక్, తేజావత్ సురేష్, కిషోర్ నాయక్, కానావత్ రాజు నాయక్, వాసు నాయక్, అమర్ సింగ్ తిలావత్, రామావత్ రాములు నాయక్, తేజావత్ రాజు నాయక్, తేజావత్ గణేష్ నాయక్, తేజావత్ ఠాకూర్ నాయక్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు చెందిన డీటీడబ్ల్యూఓ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సహా అనేక మంది అధికారులు, భక్తులు పాల్గొన్నారు. చివరగా, జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను నాయకులు అభినందించారు. సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సేవాభావం మరింత పెంపొందాలని ఆకాంక్షించారు.

# పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌కు చేదు అనుభవం

పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ జర్మనీలో జరిగిన మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. అయితే సదస్సు ప్రాంగణంలోకి ప్రవేశించే సమయంలో భద్రతా సిబ్బంది ఆయనను ఆపివేశారు. గుర్తింపు కార్డు చూపించాలని కోరుతూ పూర్తి వివరాలు అడిగారు. ఆయన ఐడీ కార్డును పరిశీలించిన తర్వాతే లోనికి అనుమతి ఇచ్చారు.

**ప్రొటోకాల్ ఉల్లంఘనగా పాక్ అసంతృప్తి**

ఈ ఘటనను పాకిస్తాన్ ప్రొటోకాల్ ఉల్లంఘనగా భావిస్తూ అసంతృప్తి వ్యక్తం చేసింది. భద్రతా తనిఖీ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సెక్యూరిటీ అధికారి ఆయనను అతిథిగా కాకుండా సాధారణ వ్యక్తిగా భావించడం వల్లే ఈ సంఘటన జరిగిందని అంతర్జాతీయ వెబ్‌సైట్‌లు తెలిపాయి.

**భిన్న స్పందనలు -- అవమానం కాదన్న మాజీ అధికారి**

ఈ ఘటనపై పాకిస్తాన్ మాజీ మిలిటరీ అధికారి ఆదిల్ రజా స్పందిస్తూ ఇది అవమానం కాదని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ వేదికలపై ప్రతి ఒక్కరికీ అధికారిక తనిఖీ తప్పనిసరి అని, మునీర్ అంతగా ప్రపంచవ్యాప్తంగా పరిచయం కాకపోవడం వల్ల భద్రతా సిబ్బంది గుర్తించలేకపోయారని అన్నారు.


# భారత రాజ్యాంగ పఠనం వంద రోజులు పూర్తయినా సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ.



**పెగడపల్లి, ఫిబ్రవరి 15 ( చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రం లోని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం పెగడపల్లి అధ్యక్షులు బాలే అంజయ్య, ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీనిర్వహించబడును. తేదీ 18 ఫిబ్రవరి 2026 బుధవారం రోజున ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00గంటల వరకు ఉంటుంది.ఈ కార్యక్రమానికి పెగడపల్లి మండలంలోని అన్ని గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు నాయకులు, యువకులు, సభ్యులు బైక్ ర్యాలీలో పాల్గొనాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఆరెల్లి లక్ష్మీరాజ్యం, తెలంగాణ అంబేద్కర్ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మండల అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి భత్తుల ప్రదీప్, ఉపాధ్యక్షులు సుంకే ప్రకాష్, భూపెల్లి ఏసురత్నం,సుంకే అంజయ్య, అధికార ప్రతినిధి శ్రీరామాంజయ, కొత్తూరు బాబు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోదంపల్లి అంజయ్య,, నామాపూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తుడుముల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు డప్పు పోచయ్య, సలహాదారు ఎలగందుల అంజయ్య, ముఖ్య అతిథులు ఇట్టి కార్యక్రమ రథసారథి రామడుగు నారాయణ రిటైర్డ్ సీనియర్ డివిజనల్ మేనేజర్, పాల్గొననున్నారు.

# సాహిత్య సంగ్రామంలో కట్టెకోలకు సత్కారం

**పలువురు సాహితీ ప్రముఖుల అభినందనలు**



**ఖమ్మం, బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 15:** రామదాసు సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని కూకట్ పల్లిలో నిర్వహించిన సాహిత్య సంగ్రామంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యను మెమెంటుతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సేవా సంస్థ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. సంగ్రామం వేదికలో పదిమంది కవుల నుండి పది అంశాలను తీసుకున్నారు ఆ పది అంశాలను లాటరీ తీసి సత్యం శివం సుందరం అనే అంశంపై అర్ధగంట సమయంలో కవుల చేత కవయిత్రుల చేత కవితలను రాయించారు. అనంతరం సాహిత్య సంగ్రామంలో కవులు చేత కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనం కట్టెకోల మానవత్వం ఆవిష్కరించు శీర్షికన రాసిన కవితను ఆలపించారు. అనంతరం జరిగిన సభలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్టార్ ఆచార్య టి గౌరీ శంకర్, రామదాసు సాహితీ కళా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామదూత కోటేశ్వర రావు, ప్రముఖ కవులు విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి, గంటా మనోహర్ రెడ్డి, కుసుమ ధర్మన్న కళా పీఠ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ రాధా కుసుమ, బీమా శ్రీనివాసరావులు నరసయ్యను మెమెంటోతో శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు.

# మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వం కలిసిన..

- వైరా మున్సిపాలిటీ 13
- వార్డు కౌన్సిలర్ ముల్లపాటి విజయలక్ష్మి సీతారాములు



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 15 :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసిన వైరా మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ ముల్లపాటి విజయలక్ష్మి. సందర్భంగా నూతనంగా ఎంపికైన కౌన్సిలర్ ముల్లపాటి విజయలక్ష్మి సీతారాములు దంపతులను మంత్రి కొండా సురేఖ, అభినందించారు

# దుర్శేడ్‌లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 15 ,(చట్టం బ్యూరో) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాలుగవ డివిజన్ దుర్శేడ్ లో గల శ్రీ మరకత లింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయం లో ఉదయం 2 గంటల 30 నిమిషాల నుండి 6 గంటల వరకు పంచ సహస్ర మహాఫల పంచామృతాభిషేకం జరిగింది, మహా రుద్ర అభిషేకములు, వేద విద్యార్థుల చేత 1200 సార్లు రుద్ర వేద పారాయణం మరియు సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు శ్రీ శివపార్వతుల పల్లకి సేవ శోభాయాత్ర మరియు 7గంటల 30 నిమిషాలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం రాత్రి 10 గంటలకు 108 లీటర్ల పంచామృతాలతో మహా పంచామృత అభిషేకము రాత్రి 12 గంటల 30 నిమిషాలకు లింగోద్భావ పూజ కార్యక్రమాలు దేవాలయ అర్చకులు బ్రహ్మశ్రీ దేవరాజు ప్రశాంత్ శర్మ, మల్లా వజ్జుల రఘునాథ శర్మ పిప్పళ్ళపల్లి చంద్రశేఖర శర్మ గట్టు సాయివిశాల్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మరకతలింగ రాజరాజేశ్వర స్వామి వారి అనుగ్రహం పొందారు.



## ప్రముఖ శైవ క్షేత్రం

# మహానంది



మహానంది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని కర్నూలు జిల్లా, మహానంది మండలం లోని గ్రామం, ఈ మండలానికి కేంద్రం.

ఇది ప్రముఖ శైవ క్షేత్రం.ఇది నంద్యాలకు 14 కి.మీ దూరంలో ఉంది. ఇక్కడ గల స్వామి మహానందీశ్వరుడు, అమ్మవారు కామేశ్వరీ దేవి. ఇక్కడి మహానందీశ్వర దేవాలయం 7వ శతాబ్దినాటిది. ఈ ఆలయ శిల్పశైలిని బట్టి ఇది బాదామి చాళుక్య చక్రవర్తి వినయాదిత్యుని పాలనాకాలం (680-696) నాటిదని అంచనా. ఇచ్చట గల శివలింగము ఎత్తుగా కాక కొంచెము తప్పటగ వుంటుంది. పుట్టలో గల స్వామివారికి ఆవు పాలు ఇస్తుండగా కోపించిన యజమాని ఆవుని కొట్టగా పుట్టలో గల స్వామివారిని ఆవు తొక్కుట వలన లింగము కొంచెము అణిగివుంటుంది. ఆవు గిట్ట గుర్తు లింగముపై వుంటుంది. ఇచ్చట శుద్ధ స్ఫటిక వర్ణంలో కనిపించే జలం జలజలా ప్రవహించే దృశ్యం మహానంది ప్రత్యేకత. ఈ పుష్కరిణిలు విశ్వబ్రాహ్మణ శిల్పుల యొక్క పనితనాన్ని తెలియచేస్తుంది.

ప్రధాన ఆలయానికి ఆలయ ముఖ ద్వారం గోపురానికి మధ్యలో ఉన్న పుష్కరిణి లోనికి స్వచ్ఛమైన నీరు సర్వ వేళలా గోముఖ శిల న్నుండి ధారావాహకంగా వస్తుంటుంది. ప్రధాన ఆలయంలోని లింగం క్రింద భూమిలో ఐదు నీటి ఊటలు ఉన్నాయి. లింగము క్రింద నుండి నీరు ఊరుతూ వుంటుంది. ఆ నీరు పుష్కరిణిలోనే బయటకు కనిపిస్తుంది. అందులోనికి వచ్చిన నీరు గోపురం ముందున్న రెండు గుండాల ద్వారా బయటకు పారుతుంది. ఈ నీరు బయటకు ప్రవహించే మార్గాల అమరిక వలన పుష్కరిణిలో నీరు ఎల్లప్పుడు ఒకే స్థాయిలో (1.7 మీటర్లు) నిర్మలంగా, పరిశుభ్రంగా ఉంటుంది. ఈ నీరు ఎంత స్వచ్ఛంగా వుంటుందంటే నీటిపై కదలిక లేకుంటే నీరున్నట్టే తెలియదు. ఇక్కడి శివలింగం కింది నుంచి ఏడాది పొడవునా ఒకేస్థాయిలో స్వచ్ఛమైన ఔషధ గుణాలున్న నీటి ప్రవాహం కొనసాగుతుంటుంది. వేసవిలో చల్లగా.. శీతాకాలంలో వెచ్చగా, వానాకాలంలోనూ మలినాల్లేకుండా తేటగా.. సూది సైతం స్పష్టంగా కనబడేస్థాయి స్వచ్ఛతతో ఉండటం ఈ నీటి ప్రత్యేక లక్షణం! ఐదున్నర అడుగులు లోతున్నా క్రిందనున్న రూపాయి బిళ్ల చాల స్పష్టంగా కనబడుతుంది. ఆలయ ఆవరణంలో కొన్ని బావులున్నాయి. అన్నింటిలోను ఇలాంటి నీరే ఉంది. ఈ నీటిని తీర్థంగా భక్తులు తీసుకెళతారు. ఈ మహానంది క్షేత్రంలో ఊరే నీరు సుమారు 3000 ఏకరాలకు సాగు నీరు అందజేస్తుంది.ఇచ్చట బ్రహ్మ, విష్ణు, రుద్ర గుండాలు (పుష్కరుణులు) ఉన్నాయి. మహాశివరాత్రి పుణ్యదినమున లింగోద్భవసమయమున అభిషేకము, కళ్యాణోత్సవము, రథోత్సవములు జరుగుతాయి. కోదండరామాలయం, కామేశ్వరీదేవి ఆలయం ఇతర దర్శనీయ స్థలాలు. మహానందికి 18 కిలోమీటర్ల పరిధిలో తొమ్మిది నంది ఆలయాలు ఉన్నాయి. వీటన్నిటినీ కలిపి నవ నందులని పేరు.ఈ ఆలయంలో మరో ప్రత్యేకత ఉంది. అదేమంటే, గర్భాలయానికి ప్రక్కన ఒక శిలా మండపం ఉంది. అది నవీన కాలంలో చెక్కిన శిల్పాలు. ఆ శిలా స్థంబాలపై ఆ శిల్పి తల్లి తండ్రుల శిల్పాలు చెక్కి తల్లి దండ్రులపై తనకున్న భక్తిని చాటుకున్నాడు. అదే విధంగా స్థంబాలపై, గాంధీ మహాత్ముని ప్రతిమ, ఇందిరా గాంధి ప్రతిమ, జవహర్ లాల్ నెహ్రూ ప్రతిమలను చెక్కి తనకున్న దేశ భక్తిని చాటుకున్నాడు.ఈ క్షేత్రం 19వ శతాబ్ది తొలిభాగంలో కీకారణ్యంగా ఉండేది. 1830లో ఈ ప్రాంతానికి కాశీయాత్ర లో భాగంగా వచ్చిన యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య తన కాశీయాత్రాచరిత్రలో భాగంగా ఆ వివరాలు వ్రాశారు. గుడి చుట్టూ సకలఫల వృక్షాలూ ఉండేవనీ, గుడి సమీపంలో ఒక గుడిసె కూడా ఉండేది కాదని ఆయన వ్రాతల వల్ల తెలియవస్తున్నది. అప్పట్లో అన్ని వస్తువులు బసవాపురం నుంచి తెచ్చుకోవాల్సి వచ్చేది. చివరకు నిప్పు దొరకడం కూడా ప్రయాసగానే ఉండేదని ఆయన వ్రాశారు. రాత్రిపూట మనుష్యులు ఉండరనీ తెలిపారు. అర్చకునిగా తమిళుడు ఉండేవారనీ, వచ్చినవారు తామే శివునికి అభిషేకము చేసి పూజించేందుకు అంగీకరించేవారని తెలిపారు. అర్చకుడు ప్రతిదినం ఉదయం తొలి జాముకు వచ్చి ఆలయగర్భగుడి తెరిచేవారు. గోసాయిలు, బైరాగులు రెండు మూడు రోజులు ఆ స్థలంలోనే ఉండి పునశ్చరణ చేసేవారు. మొత్తానికి 1830ల నాటికి ఇది పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధమైనా సౌకర్యాలకు తీవ్రమైన ఇబ్బంది ఉండేది%ళి1ది%.నంద్యాల నుండి మహానందికి బస్సు సౌకర్యము ఉంది. గిద్దలూరు-నంద్యాల మార్గంలో ఉన్న గాజులపల్లె, ఇక్కడికి సమీప రైల్వే స్టేషను.

### క్షేత్రచరిత్ర/స్థలపురాణం

పూర్వీకులు తెలిపిని కథానుసారం.. ఒక రుషి నల్లమల కొండల్లో చిన్న ఆశ్రమం ఏర్పాటు చేసుకొని కుటుంబంతో జీవించేవాడు. అతడు శిలాభక్షకుడై ఎల్లప్పుడు తపోధ్యానంలో నిమగ్నమై ఉండేవాడు. ఆ మేరకు ఆయన్ను అంతా శిలాదుడని (శిలాద మహర్షి) పిలిచేవారు. భార్య తమకు దైవప్రసాదంగా ఒక కుమారుడు ఉంటే బాగుంటుందని ఆకాంక్షించగా.. ఆమె కోరికను తీర్చేందుకు శిలాదుడు ఆ సర్వేశ్వరుడిని గురించిన అత్యంత నిష్టతో తపస్సు ప్రారంభించాడు. కొన్నాళ్లకు అతని భక్తికి మెచ్చిన మహేశ్వరుడు అతని చుట్టూ పుట్టగా వృద్ధి చెందాడు. ఇంకొన్నాళ్ల ఘోర తపస్సు అనంతరం శివుడు ప్రత్యక్షమై... కావల్సిన వరాలు కోరుకొమ్మన్నాడు. దేవాధిదేవుణ్ని చూసిన పారవశ్యంలో శిలాద మహర్షి భార్య కోరిన కోరిక మరిచిపోయాడు! మహాదేవా.. నీ దర్శన భాగ్యం లభించింది. ఇంతకన్నా నాకు ఇంకేమి కావాలి? నిరంతరం నన్ను అనుగ్రహించు తండ్రీ.. అని వేడుకున్నాడు. అయితే దయాళువైన పరమశివుడు మహర్షి మరిచిన భార్య ఆకాంక్షనూ గుర్తుంచుకుని.. మీ దంపతుల కోరిక సిద్ధించుగాక అని దీవించి వెళ్లిపోయాడు. ఆమేరకు పుట్ట నుంచి ఒక బాలుడు జన్మించాడు. శిలాదుడు వెంటనే భార్యను పిలిచి ఇదిగో నీవు కోరిన ఈశ్వర వరప్రసాది... మహేశ్వరుడు అనుగ్రహించి ప్రసాదించిన మన కుమారుడు.. అంటూ ఆ బాలుడిని అప్పగించాడు. వారు ఆ బిడ్డకు ' మహానందుడు' అనే పేరు పెట్టారు. అనంతరం మహానందుడు ఉపనయనం అయ్యాక గురువుల దగ్గర అన్ని విద్యలు నేర్చాడు. తల్లిదండ్రుల అనుమతితో శివుని గురించి తపస్సు చేశాడు. అతని కఠోర దీక్షకు మెచ్చిన పరమశివుడు పార్వతీదేవితో సహా ప్రత్యక్షమై వత్సా.. వరం కోరుకో.. అనగా.. మహానందుడు... దేవాధిదేవా.. నన్ను నీ వాహనంగా చేసుకో... అని కోరాడు. అలాగే అని వరమిచ్చిన శివుడు 'మహానందా.. నీవు జన్మించిన ఈ పుట్ట నుంచి వచ్చే నీటి ధార కొలనుగా మారి అహర్నిశలూ ప్రవహిస్తూ, సదా పవిత్ర వాహినిగా నిలుస్తుంది. చుట్టూ 80 కి.మీ.ల దూరం మహానంది మండలంగా ఖ్యాతి చెంది పరమ పవిత్ర క్షేత్రంగా విరాజిల్లుతుంది. అని వరమిచ్చాడు. తాను ఇక్కడి నవనందుల్లో లింగరూపుడిగా ఉంటానని వరం అనుగ్రహించాడు.

### మరియొక కథ

ఈ క్షేత్రంలో ఒకప్పుడు ఒక పుట్ట ఉండేది. ఆపుట్టమీద రోజూ ఒకకపిలగోవు వచ్చి పాలు వర్షిస్తూ ఉండేది. పశువులకాపరి ఒక ఇది చూచాడు. పుట్టక్రింద బాల శివుడు నోరుతెరచి ఈపాలు త్రాగుతుండేవాడు. ఈదృశ్యం ఆగొల్లవాడు పెద్దనందునితో చెప్పాడు. నందుడువచ్చి చూచాడు. ఆదృశ్యం కంటబడింది. తన్మయుడయ్యాడు. గోవు భయపడింది. అదు పుట్టను తొక్కి పక్కకు పోయింది. ఆ గిట్టలు ఆపుట్టమీద ముద్రితమైనవి. ఇవాల్టికు కూడా అవి మనం చూడవచ్చును. నందుడు తను చేసిన అపరాధానికి విచారించాడు. ఇష్టదైవమైన నందిని పూజించాడు. ఆవు తొక్కిన పుట్ట శిలాలింగం అయ్యేటట్లు నంది ప్రసాదించింది. గర్భాలయం ఎదుట పెద్దనంది ఉంది.దాని ఎదుట చక్కటి పుష్కరిణి. ఈ రెండిటివల్ల ఈ క్షేత్రానికి మహానంది తీర్థము అనే పేరు వచ్చింది. దేవాలయం ప్రాకారం బయట విష్ణుకుండం, బ్రహ్మకుండం అనే రెండు కుండాలు ఉన్నాయి. త్రిమూర్తిత్వానికి గుడిలో స్వామివారు అతీతులు. లింగం ఏర్పడిన వంకలు ప్రకృతి పురుష తత్వాలను తెలుపుతాయి. భైరవజోస్యుల మహానందయ్య గారి భార్య ఈ ఆలయ నిర్మాణానికి కారకురాలు. ఇక్కడ ఉన్న కామేశ్వరీదేవి ఎదుట ఉన్న శ్రీచక్రం శంకరాచార్యుల ప్రతిష్ఠ.


### నవనందులు

కార్తీక మాసంలో సోమవారం రోజున నంద్యాల చుట్టు కొలువై ఉన్న నవనందుల దర్శనం జన్మ జన్మల నుండి వెంటాడుతున్న పాప గ్రహ దోషాలన్ని పటాపంచలు అవుతాయని పెద్దల నానుడి. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం లోపల ఈ క్షేత్రాలన్నింటినీ దర్శిస్తే అన్ని దోషాలు తొలగి కుటుంబంలో ఆయురారోగ్యాలతో కోరిన కోర్కెలు ఇట్టే తీరుతాయని భక్తుల ప్రధాన విశ్వాసం. 14వ శతాబ్దం నందన మహారాజుల కాలంలో నవనందుల నిర్మాణ జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. వీటిని దర్శించాలంటే నంద్యాల పట్టణంలో శ్యామ్ కాల్వ గట్టున ప్రథమనందీశ్వర ఆలయం, ఆర్టీసి బస్టాండ్ దగ్గర ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నాగనందీశ్వరుడు, ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో సోమనందీశ్వరుడు, బండిఆత్మకూరు మండలం కడమకాల్వ సమీపంలో శివనందీశ్వరుడు, ఇక్కడి నుండి సుమారు 3 కిలో మీటర్ల దూరంలో కృష్ణనంది (విష్ణునంది), నంద్యాల మహానందికి వెళ్ళే దారిలో కుడి వైపుకు తమ్మడపల్లె గ్రామ సమీపంలో సూర్యనందీశ్వర ఆలయం, మహానంది క్షేత్రంలో మహానందీశ్వరుని దర్శనం అనంతరం వినాయక నందీశ్వరుడు, అనంతరం నంది విగ్రహం సమీపంలో గరుడనందీశ్వర ఆలయాలు కొలువై ఉన్నాయి. వీటికి ప్రత్యేకంగా నంద్యాల ఆర్టీసి వారు బస్సులను ఏర్పాటు చేశారు.









చట్టం సాహితీ లోకం 95814 19999



## శాంతియే సౌఖ్యమగు

విద్వేషాల తోడ, అవనిలో హింస పెరుగు.
సమాజమే విడిపోయి, విభేదాలు చెలరేగు.
అల్లరులు, కొట్లాటలతో అభివృద్ధి నేల పాలగు.
సమూహాలుగా విడిపోయి, దుర్మార్గులకు అంటకాగు.
జాతి పయనం పాతాళము లోనికి కుంగు, మాస్టారూ!

శాంతిలోని సౌఖ్యము అశాంతిలో లేదు.
ప్రశాంత సమాజములో సౌఖ్యమసలు ఉండదు.
స్వేచ్ఛగా జరుపు సంబరాలకు తావు లేదు.
శాంతముగా ఉన్న సమాజంలో సంతసానికి లోటు లేదు.
దేశాల, వర్గాల మధ్య శాంతి కోసం పాటుపడు మాస్టారూ!

ఎప్పుడు చూసిన బాంబుల మోతల హైతీ, సిరియా
ఆకలికేకల బాలల రోదనల సోమాలియా
పేలుళ్ళ భయాలతో కంపించిపోతున్న ఉక్రేనియా.
నియంత పాలనలో నీరసించిపోయిన లిబియా.
శాంతి లేని చోట తీరని ఆకలిదప్పులేనయా! మాస్టారూ!

ఆఫ్ఘనిస్తానుపై జరిగినది , ఆనాడు ఒక దురాక్రమణ.
వెనిజులాపై మోగినది, దౌర్జన్యముగా రాక్షస వీణ.
చిన్న చిన్న దేశాల చుట్టూ సామ్రాజ్యవాద నెరజాణ.
వివిధ యుద్ధాలకు కారణాలపై జరగాలి విశ్లేషణ .
చర్చలలోనే సమస్యకు పరిష్కారం లభించును,మాస్టారూ!

కళింగ యుద్ధంలో శవాల గుట్టల మధ్య జ్ఞానము.
యుద్దాల వల్ల జరిగే అరిష్టాల గురించి పరిజ్ఞానము.
అశోకుడే పూనుకొని అహింస గురించి చేశాడు , ప్రచారము.
అందుకు గుర్తు, జాతీయపతాకము మధ్య అశోక ధర్మచక్రము.
అహింస ,శాంతిలకు సమాజములో సమున్నత స్థానము, మాస్టారూ!

సమాజాన కాస్త అల్లరులు చెలరేగగనే, అశాంతి.
సకలజనులకు కూడా దూరమగును కదా !ప్రశాంతి.
ఆకలికేకలు వినపడని నిర్మల సమాజముకై శాంతి.
శాంతి లేని చోట మనము సౌకర్యాలు కోరుటయే భ్రాంతి.
శాంతి విలసిల్లిన చోట, అరుదెంచును క్రాంతి, మాస్టారూ!.

రచన: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999

## భద్రంగా బండి నడుపు..!



తాగిన మత్తులో
జల్సా మోజులో
సెల్ ఫోన్ ఛాటింగ్ తో
ప్రమాద విన్యాసాలతో
అశ్రద్ద తో
అత్యుత్సాహం తో
బండి నడిపావో
జరిగే ప్రమాదంలో
తీవ్ర సంక్షోభంలో
ఇబ్బంది పడేది నీ ఒక్కడివే కాదు
నీ కుటుంబం కూడా.!
నీ వలన ప్రమాదానికి గురై అయిన వ్యక్తి కూడా
తన కుటుంబం కూడా..!
హోదా కోసమనీ బండి కొనిచ్చే తల్లిదండ్రులు
అహంకారంతో బండి నడిపే మనుషులు
మత్తు కౌగిలిలో ప్రయాణించే డ్రైవర్లు
గమనించాలి
ప్రాణం విలువైనది
జీవితం అమూల్యమైనది
ఒక్కసారి పోయిందా
తిరిగి తీసుకురాలేము
బాధను తగ్గించలేము.
సంపాదించే మనిషి పోతే
కుటుంబం చిన్నాభిన్నం అయితే
వారికి ఎవరు దిక్కు!
మానవత్వంతో ఆలోచించు
డ్రైవింగ్ లో శ్రద్ధ ఉండాలి
జాగ్రత్త కావాలి
అప్రమత్తంగా సాగాలి
ప్రశాంతంగా ఇల్లు చేరాలి.

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.



చట్టం సాహితీ లోకం 95814 19999

## నేదునూరి మాట అనుబంధ సౌధాలు నిర్మిద్దాం



పగలు ప్రతీకారాలు మానుదాం
కోపం అహంకారం వదులుదాం
ఈర్ష్య ద్వేషం పగ ప్రతీకారంతో
మనుషులను విడదీస్తే

విచ్ఛిన్నమైన బందుత్వ శిధిలాల
నడుమ కాలం వెళ్లదీస్తాం
కలహాల కల్మశాన్నికడిగేద్దాం
కలిమి మన భలమైతే
స్నేహం సంఘీభావం మమత
శాంతి సహనం సంయమనంతో
మనుషులను కలుపుదాం
అనుబంధ సౌధాలలో ఆనందంగా
జీవిద్ధాం

కస్సు బుస్సు మాటలు వద్దు
ఇచ్చి పుచ్చుకునే మనసే ముద్దు

మమత మాధుర్యం నీ సొంతమైతె
ఆప్యాయత అనురాగాలు
వికసిస్థాయి సంతోషం సంతృప్తియే
మన ఆస్తులు సంపద అవుతాయి

సౌశీల్యమే మన సౌభాగ్యమౌతది
సుగుణాలే మనపెట్టుబడి అవుతే
గుర్తింపే మన వారసత్వ సంపద
అవుతది

మంచి జ్ఞాపకాలు మనశుల మధ్య
ప్రేమను ద్విగునీకృతం చేస్తుంది
కలిసి వున్నంత కాలం
మర్యాదగ మధురంగా ఉండేట్లు
నడుచుకుందాం


ఏ ఎడబాటు మానసికంగా
విడదీయలేదు
ఉత్సాహం ఉల్లాసాలే
మన జీవనశైలి కావాలి

ఆంధొళన వద్దు ఆనందమే
మన ఆరోగ్యం కావాలి
పరుల హితమే మన అభిమతం
కావాలి

నేదునూరి కనకయ్య
ఫ్రీలాన్స్ రచయిత
అద్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి
కరీంనగర్
9440245771

చట్టం సాహితీ లోకం 95814 19999

## రంగులు ప్రపంచంలో రంగులు మార్చకండి..



మార్చడం కొత్త కాదంటారు
ఎన్నో యుగాలునుంచి
మార్చుడం నేర్చుకొన్నామంటారు
మానవుడు అనబడే మహానుభావులు

అనాది కాలం నుంచి
నేటి ఆధునిక కాలం వరకు
మనుషులను మార్చడం
రంగులు మారిపోవడం మామూలేనంట

కాలాన్ని బట్టి కాలానుగుణంగా
అవసరాలకు అనుగుణంగా
పరిస్థితులకు తగ్గట్టు సందర్భానుసారంగా
మనిషి రంగులు మార్చుతున్నాడు

ఊసరవెల్లి రంగులు మార్చినట్టు
రంగస్థలం పై నటీనటులను మార్చినట్లు
చిత్రవిచిత్రముగా మనుషులు
రంగులు మార్చుతున్నారు

నవజాత శిశువు నుండి
నవ యువకులు వరకు
యవ్వనం నుండి వృద్ధాప్యం వరకు
రంగులు మార్చుతున్నారు సిగ్గులేకుండా

రంగులు మార్చే రత్నాలు
వున్నాయి మన చుట్టూ
నాటకాలాడే నవరసాల
పోషించే నటులున్నారు మన చుట్టూ

అందుకే రంగులు మార్చేవారితో జాగ్రత్త..!
రంగులరాట్నన్ని రకరకాలుగా వాడకండి..!
మీరు రంగులు మార్చకుండా జీవించండి..!
రంగుల ప్రపంచంలో రంగులు మార్చకండి..!

రచన:- వేనాప
జి.ప.ఉ.పా.గుడిబండ
కోదాడ 98484 32533.

చట్టం సాహితీ లోకం 95814 19999


## బాల్యం ఎందుకో బరువైంది?



ముక్కు పచ్చ లారిపోయి ప్రాయంబు రాకముందే చెత్త బుట్టలు సంత వీధులు మీకు దర్శనమిస్తున్నాయి ఇది ఒక అనాగరిక ప్రపంచం...
గర్భం దాల్చిన గర్భగుడిలో ఆడామగల లింగ బేధముల తెగులు రగిలే నీ బొడ్డు తాడు తెగిన వేళలో నీ అరుపులిని ఆడమగ లింగ బేధములెంచి
మళ్లీ నువ్వెందుకు జన్మించావు అని ప్రశ్నించిన బంధుమిత్రులు లేకపోలేదు...
"బాల్యం ఎందుకో లింగవివక్ష పాలయింది?"
పాల బుగ్గల నురుగులవెనుక కల్మషం లేని నవ్వుల వెనుక
ఈ భావి భారత ప్రపంచ ప్రగతి దాగిన సంగతి ఎవరికీ తెలియదాయే
ఈ దేశానికి పట్టదాయే..
"బాల్యం ఎందుకో భారమైంది?"
తల్లి రొమ్మునిడిచిన బాల్యం
బురద మట్టి పొలం గట్లపాలైంది బడిగుడిలకు దూరమై దొరల గడీల పాలైంది
"బాల్యం ఎందుకో బానిస పాలైంది?"
గుడిలోసహితం నీపై ఆగని
ఆత్యాచారాలు
బడిలో సైతం నిన్ను వదలని కులమత ద్వేషాలు
నువ్వు అడిగిన దొరకని
ఎంగిలి మెతుకులు
ఎందుకో!బడి సహితం
" నీ బాల్యాన్ని ప్రశ్నించింది?"
నీ కాలీన కడుపుకు
పాలన్నాలు లేకపాయే
పాచి నాన్నలే నీకు పరమన్నలాయే
బక్క చిక్కిన ఒళ్ళుకు
బట్టలు లేకపోగా
వెట్టి చాకిరి కొరడాలెన్నో నీకు...
నీ పొట్టకు పోషకాలు లేకపోగా
పసి బాల్యం విష వ్యాధుల
పా లాయే....
" ఎందుకో బాల్యం వ్యాధుల పాలైంది? "
జోగిని రక్కసి ర్యాగింగ్ అక్కసి
నీ బాల్యాన్ని కసితీరా కాల్చివేశాయి...
"ఎందుకో బాల్యం అత్యాచారాల పాలైంది?"
పోత పాల డబ్బాలు నీకు లేకపాయే
పురుగన్నలే నీకు పరమన్నాలాయే
నీ పాదాలు మట్టి బురదల్లో పేడ కుప్పల్లో ఇరుక్కపాయె
నీ బాల్యం బర్రె గొర్రెల దొడ్డిలా పాలై పశు వుల కొట్టాల్లో ఉదయించింది...
" బాల్యం ఎందుకో జీతాల పాలైంది? "
నీకు నిండా పదైనా రాకముందే కర్మలట్టగట్టి
బారుశాలకు కిరాణం కొట్లకు
నిన్ను సాగనంపిరి
ఎందుకో బాల్యం బారు షాలకు మద్యం కొట్లకు మద్య కొట్లాడుతూ మా ఊరి
కిరణంకోట్లల్లో కొలువు తీరింది..
"బాల్యం ఎందుకో కొట్లల్లో నలిగి పోతుంది?"
కులమత బేధాలు నీకంటగట్టి
బంధకాళ్ళలోకి నిన్నునెట్టి
గొట్టి చంపుతుంటే చెలించని ప్రభుత్వ చట్టాలెన్నో...
"ఎందుకో బాల్యం అందరికీ బరువైంది?"
బక్క చిక్కిన బాల్యంకు బాధ్యాతలెన్నో ఇష్టం లేని గదింట్లో ఇబ్బందులు పడుతున్న చిన్న జీతగాడా!పశువుల కొట్టాలే
నీకు బానిస చట్టలాయనా?
బాల్యం వీణాగాచి
నక్కలపాలైనట్టుంది.

డాక్టర్.కందులు సుధాకర్ సేవ రత్న..
9390708322 ఖమ్మం జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999




## దేవలోక అప్సరస ఘృతాచి

స్వర్గ లోకంలో అందాల మెరుపుతీగె అప్సరస ఘృతాచి.
నందనవనపు పరిమళాలను వెదజల్లే సుమ కోమలి.
చిరునవ్వులతో దేవతల మనసులను కొల్లగొట్టే అందాల రాశి ఘృతాచి.
గజ్జెల సవ్వడితో ముల్లోకాలను పరవశింప చేసే నాట్యగత్తె.

పాలకడలిలో ప్రభవించిన సుందరి అప్సరస ఘృతాచి.
ఇంద్రుని సభలోయున్న ముప్పది ఒక్క అప్సరసల్లో ఆమెదే ప్రథమ స్థానం.
విశ్వకర్మ శాప కారణాన శూద్రయోనిలో మదనుడనువాని ఇంట గోపకాంతగా జన్మించే.
ఘృతాచి శాప కారణాన భూలోకంలో జన్మించిన విశ్వకర్మతో భోగించే.

వేదవ్యాస మహర్షి మనసునే గెలుచుకున్న అద్భుత లావణ్య రాశి ఘృతాచి.
వేదవ్యాసుని ద్వారా శుకమహర్షి జననానికి కారణమైన సౌందర్య రాశి ఘృతాచి.
భరద్వాజ ముని సైతం ఆమె రూపానికి ముగ్ధుడయ్యే.
ద్రోణాచార్యుని జననానికి మూలకారణమైన అపురూప సౌందర్యరాశి ఘృతాచి.

ఆమె నల్లని కురులు చాటున దాగి ఉన్నవి ఎన్నో వింతలు.
ఇంద్రుని ఆజ్ఞలమేర భూలోక వీరుల ఏకాగ్రతను చెదరగొట్టగలిగే మేటి అప్సరస.
కౌశికుని ఆశ్రమ తీరాన ఆమె విన్యాసాలు చరిత్రలో నిలిచిపోయాయనటంలో సందేహంలేదు.
ఆమె కనుపాపల్లోని మెరుపులు వేయి చందమామలా కాంతులు.

కవుల కలములకు క్రొత్త ఊపిరులు పోసెను ఆమె సోయగపు హొయలు.
అప్సరసల లోకంలో మకుటం లేని మహారాణి అప్సరస ఘృతాచి.
నిత్య యవ్వనపు వరం పొందిన అసురలోకపు నివాసి.

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



చట్టం సాహితీ లోకం 95814 19999



## రామసేతు భారత ఇతిహాస సితారామపవిత్రప్రేమ బంధం!

నా దేశం జ్ఞాన భగవద్గీత! నా దేశం అగ్ని పునీత సీత! నా దేశం కరుణాంతరంగ! నా దేశం పవిత్ర గంగాజలం!

రామసేతు సీతారామ ధర్మ బంధం! దుష్టశీపై విజయం!

రామ సేతు ప్రాచీన చారిత్రక రామేశ్వరం శ్రీలంకకు వంతెన. రావణుని సంహరించి, భార్య సీతమ్మను రక్షింపబూని, రాళ్ల ను నీటిపై తేలే నల,నీలు వా నర వీరుల ధీ శక్తి సామర్థ్యం! ఐదురోజుల్లోరామసేతుపూర్తి రాముడు, సైన్యం దళాలు లం కకు చేరుట! రావణ వధ!
రామాయణం,కాక పురాతన స్కంద, విష్ణు పురాణం లో కూడా ప్రస్తావన

రామేణ సాగరాంతస్థో బంధః కృతః సదా స్మృతః.! సేతురామః సమాఖ్యాపతః సర్వసిద్ధిదః॥ పేరు సేతు రాముడు పాపాలుతొలగింపు!

రామేణ నిర్మితః సేతుః సేతుబంధే మహాత్మనా. జననాం పాపనాశాయ పుణ్యదృద! పాపనాశనం! ధర్మ స్థాపన!

బ్రహ్మాండ పురాణం: రామ సేతు :రాముడి భక్తి, ధైర్యం మరియు లక్ష్యం! సాక్ష్యం!


సేతుః పవిత్రః పుణ్యశ్చ రామేణైవ మహాత్మనా. యోత్ర స్నాత్వా గచ్ఛత ప్రాప్యతి మానవ!! అగ్ని పురాణం! ఆ వంతెన పవిత్రశీ! శు భశీ!స్నానం చస్తే ముక్తి!

రామసేతుః సదా పూజ్యః పుణ్యః సర్వేషు మానవః . తత్మణాత్!! ఉపగ్రహ చిత్రాలు, సముద్ర పరిశోధ నలన ఈ నిర్మాణం వేల వత్స రాల క్రితంది!పురాతన భారతీ య రికార్డులు,యాత్రా కథనా లు సాంస్కృతిక, చారిత్రక గ్రంథాల,వారసత్వం పవిత్ర రామసేతు!

డాక్టర్ ప్రాత రాజశేఖర్, ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు, చోడవరం

చట్టం సాహితీ లోకం 95814 19999

## మహారాత్రి!



నిశీథి నిండిన భక్తి
నిర్మల చిత్తాల జాగరణ
భక్తి దీపాల వెలుగులు
మహా శివరాత్రి వేళ!

బిల్వదళాలతో భక్తి
లింగార్చనలో జనం
శివనామ స్మరణం
శైవక్షేత్రాల దర్శనం!

గంగాజల అభిషేకం
ఉపవాస దీక్షా సాధనం
అంతరంగ శోధనం
ఆధ్యాత్మిక భావనం!

పరమేశ్వరుని అనుగ్రహం
పాపరాశుల భస్మనం
పవిత్ర స్నానం, భజనం
పరమశివునికి అంకితం!

అర్ధనారీశ్వర తత్వం
అహంకార వినాశనం
ఢమరుక నాద విన్యాసం
అక్షరముల ఆవిర్భావం!

ప్రతియేటా ఈ పర్వదినం
ప్రాపంచికులకు పవిత్రదినం!
పరమ భక్తులకు ప్రమోదం
ప్రశాంత చిత్తులకు సుయోగం!

రచన : E.V.V.S. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు,
తుని, కాకినాడ జిల్లా.
కలం పేరు : వరశ్రీ

## చట్టం సాహితీ లోకం

95814 19999

### సరిహద్దుల్లో... సమాధులు మీకు సిద్ధం..!



చర్చీ మసీదు
మందిరాలపై స్వేచ్ఛగా విహరించే
శాంతి గీతాలు ఆలపించే
శాంతి కపోతాల రెక్కలు విరిచి
ముక్కలు చేసి రక్తపు మడుగులో
గిలగిలా కొట్టుకుంటూ ఉంటే...
కిలకిలా నవ్వే ఓ కిరాతకులారా..!

ఓ నయ వంచకులారా..
ఓ నరరూప రాక్షసులారా..
తెలుసుకోండిరా..
సత్యం తెలుసుకోండిరా..!

మిమ్మల్ని పెంచి పోషించే
విషసర్పాలు
విజయగర్వంతో విర్రవీగవచ్చు గానీ
ఇంతటి మానవ మృగాలను
కన్న తల్లిదండ్రుల కంట కారేది
కన్నీటి చుక్కలు కాదు
రుధిరధారలే..!

ఓ రాక్షసులారా..
ఓ రాబందులారా..
తెలుసుకోండిరా..
సత్యం తెలుసుకోండిరా..!

ఆ అందాల కాశ్మీర్ లో
పచ్చటి పహల్గామ్ లో
మినీ స్విట్జర్లాండ్ బైసరిన్ లోయలో
విహరించే అమాయక పర్యాటక
పక్షుల
శిరస్సులను ఛిద్రం చేయమని...
రక్తపు మడుగుల్లో ముంచమని...
ప్రాణాలను హరించమని...!

పచ్చని మైదానాన్ని
మరుభూమిగా మార్చమని...
మంచుకొండల్లో మంటలు
రేపమని...
ఇంతటి నరమేధం సృష్టించమని...!

మిమ్మల్ని మతోన్మాదంతో
రెచ్చగొట్టి...
జీహాద్ పేరుతో జీవహింస
చేయమని...
ఏ రాక్షసుడు మీకు శిక్షణ
నిచ్చేనురా..?
ఏ మతగ్రంథం దీనిని
బోధించేనురా..?

కసితో బుసలు కొట్టే
ఓ కాలసర్పాల్లారా..!
పచ్చని అడవుల్లో
నక్కినక్కి తిరిగే
ఓ గుంట నక్కల్లారా..!
ప్రేమకు మానవతకు
అర్థం తెలియని
ఓ పిచ్చి కుక్కల్లారా..
తెలుసుకోండిరా..
సత్యం తెలుసుకోండిరా
దిక్కులు పిక్కటిల్లిన...
రక్తపుటేరులు పారిన..
ఆ పహల్గామ్ ఉగ్రదాడికి
విశ్వమంతా దిగ్భ్రాంతి చెందే...
భారతీయుల హృదయాలు
శోకసంద్రంలో మునిగిపోయే...

ఎలా భరించాలి ఈ
గర్భశోకాన్ని...?
ఔరా! 26 మంది మీ తల్లుల
తలలను
మతం పేరిట తమ భర్తల,
తమ పిల్లల కళ్ల ముందరే
తెగనరికితే తట్టుకోగలదా మీ
దేశమాత...

అందుకే మిషన్ గన్నులతో విషం
గ్రక్కే...
ఓ ఉగ్రవాదులారా..
ఓ ఉన్మాదులారా..
తెలుసుకోండిరా..
సత్యం తెలుసుకోండిరా..!

గన్నులు పేల్చేవారే
ఆ గన్నులకు బలౌతారని..!
నిన్ను వలె
నీ పొరుగుదేశాన్ని ప్రేమించాలని...
మానవత్వమే మతమని...
దయగల హృదయాలే
దైవమందిరాలని...
ఓ మూర్ఖులారా..
ఓ ముష్కరులారా..
తెలుసుకోండిరా..
సత్యం తెలుసుకోండిరా...!

శవపేటికలను కానుకలుగా
పంపేవారు
వాటిని నవ్వుతూ స్వీకరించేవారు
అణు బాంబులతో బెదిరించేవారు
సింధూనదిలో పారేది నీరుకాదు
రక్తమని
మత విద్వేషాలను...
రెచ్చగొట్టే మతోన్మాదులు...
రేపు...ఆ శవ పేటికల్లో
నిద్రిస్తారని...

అహింసా భారత్ శాంతిని తప్ప
యుద్ధం కోరుకోదని...
కానీ "సమరానికి సై" అంటే
సరిహద్దుల్లో మీకు సమాధులు
సిద్ధమని...

ఓ మానవ మృగాల్లారా..
ఓ రక్తం త్రాగే రాక్షసుల్లారా..
తెలుసుకోండిరా..
సత్యం తెలుసుకోండిరా..!

రచన:
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్

## నిరుపేద కుటుంబానికి అండగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**-దహన సంస్కారాలకు 25 వేలు ఆర్థిక సహాయం ;**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 15 ,( చట్టం బ్యూరో )** : వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ వీధికి చెందిన ఉప్పుల ఎల్లయ్య శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు.ఆయనకు భార్య చంద్రకళ,వివాహిత అయిన కూతురు మాత్రమే ఉండగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న స్థానికులు,వారి బంధువులు సామాజిక సేవా సంస్థ అయిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించారు.స్పందించిన ట్రస్ట్ ప్రతినిధులు దాతల సహకారంతో కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు.ఇందుకోసం ట్రస్ట్ తమ సభ్యుల గ్రూపుల్లో సమాచారం పంపించి విరాళాల కోసం పిలుపునిచ్చింది.వెంటనే స్పందించిన ట్రస్ట్ లోని దాతలు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించారు.అట్టి డబ్బులను ఆదివారం ఎల్లయ్య కుటుంబసభ్యులకు ట్రస్ట్ ప్రతినిధులు మధు మహేష్,డాక్టర్ రవీందర్, షరీఫ్ లు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ "నిరుపేద కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతనీ పేర్కొన్నారు.దాతలు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని కొనియాడారు.సమాజంలో సేవా భావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.అపద సమయంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ సభ్యులకు ఎల్లయ్య కుటుంబసభ్యులు,స్థానిక ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.వారి వెంట సిపిఐ నాయకుడు కదారి రాములు,సామాజిక సేవకుడు రేగుల శేఖర్ ప్రజున్,రేగుల బబ్లూ,బొజ్జ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో ఘనంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు...





**మేడిపల్లి,15 ఫిబ్రవరి(చట్టం)** : బంజారాల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని మేడిపల్లి బంజారా ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. జయంతి సందర్భంగా భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించి సద్గురు సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మరియు కుల పెద్దలు మాట్లాడుతూ, ఆయన బోధనల వల్ల బంజారా సమాజం అజ్ఞానపు చీకట్ల నుండి వెలుగు వైపు పయనం సాగించిందని పేర్కొన్నారు. సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రకృతిని ఆరాధించాలని, జీవహింస చేయవద్దని, పశువులను అక్కున చేర్చుకొని వ్యవసాయాన్ని జీవన మార్గంగా స్వీకరించాలని బంజారాలకు ఉపదేశించినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ వాంక్డోత్ రామకోటి నాయక్, భూక్య మణిరామ్ నాయక్, వాంక్డోత్ సురేష్ నాయక్, భీమ్ సింగ్ నాయక్, టిక్యా నాయక్, శ్రీలత బద్రు నాయక్, మోతిలాల్ నాయక్, జుమ్మిలాల్ నాయక్, భగవంతు నాయక్, రాజకుమార్ నాయక్, భూక్య హేమని నాయక్, సంజయ్ నాయక్, గుగులోత్ శ్రీను నాయక్, ధనావత్ శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు. పూజారిగా శ్రీ చందులాల్ నాయక్ వ్యవహరించారు.

సేవాలాల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ అంగోత్ తారాసింగ్, కార్యదర్శి భూక్య ప్రవీణ్ రాథోడ్, వైస్ ప్రెసిడెంట్ శ్రీను, జాయింట్ సెక్రటరీలు మూడవత్ సంజీవ్ చౌహన్, చందర్ నాయక్, ఉపేందర్ నాయక్, పాండు నాయక్, కోశాధికారి లింగా నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెంగిచర్ల బోడుప్పల్ సర్కిల్ గోర్ బంజారా అసోసియేషన్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు...



**మేడిపల్లి,15 ఫిబ్రవరి(చట్టం)** : చెంగిచర్ల, బోడుప్పల్ సర్కిల్: గోర్ బంజారా అసోసియేషన్ ఆధ్వర్యంలో సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సర్వే నం. 58లో ఉన్న సేవాలాల్ ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, పుష్పాంజలి, భజనలు మరియు సామూహిక అన్నదానం కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో గోర్ బంజారా యువత, మహిళలు, సమాజ పెద్దలు పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. సంఘ నాయకులు ధరవత్ మంజిలాల్, కె. రవి గౌడ్, బి.ఆర్.ఎస్ నాయకులు, రాష్ట్ర యువజన నాయకులు కె. సుశాంత్ గౌడ్, కె. ప్రభాకర్ గౌడ్, శివశంకర్, శ్రీలత భద్రు నాయక్, టీక్య నాయక్, డీఆర్ సంజీవ్ చౌహాన్, ధనావత్ శ్రీకాంత్ నాయక్, గణేష్ నాయక్, జీవన్ నాయక్, తదితరులు హాజరై జయంతిని విజయవంతం చేశారు.

నాయకులు మాట్లాడుతూ, సద్గురు సేవాలాల్ మహారాజ్ గారి ఆశయాలు సమాజ ఐక్యత, సేవాభావం మరియు భూమిపై ఉన్న సమస్త జీవజాతుల సంరక్షణకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన బోధనలు ప్రతి ఒక్కరికీ నైతిక విలువలు నేర్పి సమాజ అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. భక్తి, ఐక్యత మరియు సేవా భావంతో సమాజం ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యమని పిలుపునిచ్చారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ గోర్ బంజారా అసోసియేషన్ తరఫున నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు...

## వినూత్న సాహిత్య ప్రక్రియకు శ్రీకారం చుట్టిన రామదాసు సాహితీ సంస్థ



14-02-2026 న భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ కూకట్పల్లిలో రామదాసు సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య సంగ్రామం - 4 సభలో కవి సమ్మేళనం మరియు పుస్తక ఆవిష్కరణలు జరిగాయి.

సభాధ్యక్షులు దూత రామ కోటేశ్వరరావు ముఖ్య అతిథులు డాక్టర్ ఆచార్య టి. గౌరీశంకర్ విశ్రాంత రిజిస్ట్రార్, రామకృష్ణ చంద్రమౌళి ప్రముఖ కవి విశ్లేషకులు,


గంటా మనోహర్ రెడ్డి ప్రముఖ కవి విశ్లేషకులు, డాక్టర్ రాధా కుసుమ కుసుమ ధర్మన్న అధ్యక్షురాలు, ప్రత్యేక అతిథులు భీమా శ్రీనివాసరావు ప్రముఖ కవి, ఆధ్యాత్మిక జిజ్ఞాసి, రవీంద్రబాబు అరవా ప్రముఖ కవి గాయకుడు, ఎం.వి.చంద్రశేఖర రావు ప్రముఖ కవి విశ్రాంత రైల్వే అధికారి, శ్రీ గజవెల్లి సత్యనారాయణ స్వామి ప్రముఖ కవి రచయిత హాజరైన ఈ సభలో

ముందుగా రవీంద్రబాబు అరవా ప్రార్థన గీతం పాడి, 50 మంది కవులతో కవి సమ్మేళనం నిర్వహించారు. ఎం.వి చంద్రశేఖర రావు, బిహెచ్ఎల్ హరి ప్రసాద్ సమీక్ష చేశారు. పదిమంది సూచించిన అంశాలు తీసుకొని వాటిని డ్రా పద్ధతిలో ఒక దానిని తీసి (సత్యం శివం సుందరం) దానిని 30 నిమిషాలలో అందరి చేత వ్రాయించటం జరిగింది. భీమా శ్రీనివాసరావు ఇంకా కొంతమంది న్యాయ నిర్ణేతలుగా ఉండి ఐదుగురు విజేతలను ప్రకటించి వారిని నగదు బహుమతితో సత్కరించడం జరిగింది. పుస్తకావిష్కరణల తర్వాత ముఖ్య అతిథులు సమీక్ష నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సభను ఉద్దేశించి వినూత్న సాహిత్య ప్రక్రియ చేపట్టినందుకు దూత రామ కోటేశ్వరరావును, భీమా శ్రీనివాసరావును అభినందించటం జరిగింది. ఈ సభకు కొంతమంది యువ కవులు,కవయిత్రులు వచ్చి వారి కవితలను వినిపించారు.

ఈ సభలో భీమా శ్రీనివాసరావు స్థాపించిన విశ్వవిఖ్యాత సాహిత్య సామాజిక సేవా సమితి లోగోను ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా ఏడు పుస్తకాలలో మోదేపల్లి శీనమ్మ రచించిన చల్ల పందిరి అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన తర్వాత దూత రామకోటేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది. చివరగా ముఖ్య అతిథులు, అతిథుల ప్రసంగాల తర్వాత సభలోని అతిథులను కవులను కవయిత్రులను సత్కరించిన తరువాత చక్కటి భోజనంతో సభ ముగిసింది. జంట నగరాలలో మూస పద్ధతిలో జరుగుతున్న సభలకు వ్యతిరేకంగా వినూత్న సాహిత్య ప్రక్రియను ఇచ్చి అప్పటికప్పుడు కవితలు వ్రాయించి నగదు బహుమతి ప్రకటించడం అన్నది గొప్పగా ఉన్నదని ప్రతి ఒక్కరూ పొగడటం గమనార్హం.




## మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న బెల్లం శ్రీనివాస్



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 15 :** ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా కుసుమంచి శ్రీ గణపేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి కాకతీయుల శిల్పకళా వైభవానికి నిలువుటద్దంగా నిలిచే ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్న తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్

## మహాశివరాత్రి..మహాఅభిషేకాలు





**కొడిమ్యాల, ఫిబ్రవరి 15(చట్టం) :** మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని శివాలయాలలో ఆదివారం పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని గుండ్రప్ప శివాలయంతో పాటు కొడిమ్యాల రామకిష్టాపురం గ్రామాల మధ్య గల పురాతన శివాలయంలో అర్చకులు నాగరాజు శ్రీనివాస్, నాగరాజు రమేష్ ల ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం, అష్టోత్తరం, అర్చనలు వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో అసంఖ్యాక భక్తులు పాల్గొని శివునికి అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులయ్యారు.

## కూసుమంచిలో భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి.

- **పురాతన ఘనపేశ్వరాలయంలో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు**
- **ఖమ్మం, బ్యూరో చట్టం న్యూస్ ఫిబ్రవరి 15.**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండల కేంద్రంలోని చారిత్రాత్మక, అత్యంత పురాతనమైన శ్రీ ఘనపేశ్వర స్వామి ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. ఈ పవిత్ర సందర్భంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవికి వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు లు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేసి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999